



# నవభూమి

## నల్లగొండ

అనుబంధం


04 నవంబర్,2024 సోమవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో

# ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**గరిడేపల్లి-నవభూమి:** భారత దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఏర్పాటు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానిదే నని డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క అన్నారు, ఆదివారం నియోజకవర్గంలో నీ గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలో అభివృద్ధికి గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి 70 కోట్లు కేటాయిస్తే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అభివృద్ధికి డేటా 5 వేల కోట్లు కేటాయించి బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ నిరుపేద పిల్లలకు ఉచిత విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు

తెలంగాణ విద్యార్థులు విద్యా పరంగా రాణించి ప్రపంచ స్థాయిలో ఇతర దేశాల విద్యార్థులకు పోటీగా నిలిపేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో అన్ని రకాల వసతులను కల్పించి విద్యార్థుల విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చూసి చేస్తున్నారు సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలు చదివే విద్యార్థులకు మిస్ చార్జీలు రు, 950 నుంచి రూ. 13:30 కి హైస్కూల్ విద్యార్థులకు రూ 1100 నుండి రూ 15 40కి పీజీ విద్యార్థులకు మెస్ చార్జీలు 1500 లో ఉండగా వాటిని రూ 2100 లకు పెంచమని తెలిపారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి తో సహా మంత్రులంతా రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని ఆయన అన్నారు గత టిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల పాలు చేస్తే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి పైసా పేదల సంక్షేమ కోసం అభివృద్ధి కోసం ఖర్చు పెడుతున్నామన్నారు పెండింగ్లో పెండింగ్లో ఉన్న ఎగ్ ఎల్ సి స్వరంగా ప్రాజెక్టును కాంగ్రెస్ హయాంలో మొత్తం 42 కిలోమీటర్లలో సొరంగ మార్గ 32 కిలో మీటర్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తే పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం పది కిలోమీటర్ల పనుల్లో ఒక్క కిలోమీటర్ కూడా పూర్తి చేయలేని అసమర్ధులని విమర్శించారు 20 నెలల్లో ఎస్ఎల్ బిసి సొరంగ మార్గం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు భారీ నీటు పారుదల పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మంత్రులతో హుజూర్నగర్ నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధన్యవాదాలు తెలిపారు సన్నబట్లకు ఇప్పుడు అందిస్తున్న ధర రూ 2320 అదనంగా త్వరలో 500 ల బోనస్ అందించి చివరికింజ వరకు ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు సంక్రాంతి పండగ నుంచి రాష్ట్రంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలకు అమలు చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు నియోజకవర్గంలో ప్రజల తమ బిడ్డలని తమను ఆదరిస్తున్న కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం ప్రజలకు అభివృద్ధిని కానుకగా అందిస్తున్నారు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు రహదారి నిర్మాణంలో భాగంగా డబల్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కృషి గొప్పదన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు జడ్పీ సీఈవో అప్పారావు మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ తాసిల్దార్ బండ కవిత ఎంపీడీవో సరోజ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పెండ్యం శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీలు ఆశ రమేష్ పైడిమర్రి రంగనాథ్ గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు ఆరిపూరి నారాయణ బానోతు శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు









## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

### వినియోగదారుల దినోత్సవంలో డిఇ సుధీర్ కుమార్





**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 3:-** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ఉద్యోగులు పని చేస్తున్నారని మిర్యాలగూడ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస సుధీర్ కుమార్ తెలిపారు. ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా స్థానిక డివిజన్ కార్యాలయంలో సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్ రెడ్రెస్సల్ ఫోరంకు సంప్రదించాలని, అంబుడ్ స్మెన్ ద్వారా కూడ సత్వర సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని ఆయన అన్నారు. దిగువ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాకుంటే తన స్థాయిలో పరిష్కరిస్తానన్నారు. వినియోగదారులు విద్యుత్తు పొదుపు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ సామాగ్రిని బట్టి విద్యుత్ వినియోగం ఉంటుందని నాణ్యమైన విద్యుత్ పరికరాలు వినియోగించాలని కోరారు. పరిష్కార వేదికకు సుమారు 5 ఫిర్యాదులు రాగా సంబంధిత ఎఇఇలకు అందజేసి సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. వేదికలో మురళి, రాజు, చారీల ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని విద్యుత్ డిఇ పేర్కొన్నారు. వేదికలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కోడిరెక్క విజయ్ కుమార్, టూ టౌన్ ఏఈ రవీందర్ రెడ్డి, రూరల్ ఎఇ అమర్ సింగ్, దామరచర్ల ఎఇ హబీబ్, త్రిపురారం, అడవిదేవులపల్లి, వేములపల్లి ఎఇలు బాలునాయక్, శ్రీనునాయక్, నాగరాజు, ఎఎఓ శ్రీనివాసరావు, జెఎఓ తోట వెంకటేశ్వర్లు, విజయ్, వెంకటేశం, ఉపేందర్, సబ్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, సీతారామారావు, నవీన్, లైన్ ఇన్స్పెక్టర్లు నరేందర్ రెడ్డి, యతిరాజు, రాంచంద్రణాయక్, రాజేశ్వర్ రావులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

- పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు
- పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి
- రెవెన్యూ అధికారులకు వినతి పత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకులు
- రైతులను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- రోడ్డుపై ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు









**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 03** పురపాలక కేంద్రంలో టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేపట్టాలని నేతాజీ చౌరస్తా వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి రాస్తారోకో నిర్వహించి ధర్నా కార్యక్రమాన్ని కొనసాగించారు. అనంతరం పాదయాత్రగా ఎమ్మార్వో ఆఫీస్ కు చేరుకొని రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుకాలం పండించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ఇప్పటికే నెలలు దాటుతున్న ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేపట్టకుండా రైతులను పూర్తిగా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఒకవైపు అకాల వర్షాలతో తడుస్తూ మొలకెత్తుతున్న ఇంతవరకు పూర్తి స్థాయిలో కొనుగోలు చేపట్టకుండా కేవలం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి మాత్రమే నోచుకున్నాయని వారు విమర్శించారు. రైస్ మిల్లులు అలర్ట్ చేయకుండా ధాన్యాన్ని ఎక్కడ దించాలో ప్రభుత్వం అర్థం కానీతీరున వ్యవహరిస్తుందని వారు విమర్శించారు. ప్రజా పాలన నిర్వహిస్తామని చెప్పి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మాట మార్చిందని వారు విమర్శించారు. రైతుబంధు ఇప్పటివరకు రైతులను అందించకుండా మాట దాటేయడమే కాకుండా పూర్తి స్థాయిలో రుణమాఫీని ఇంతవరకు చేయలేదని వారు అన్నారు. ఇకనైనా ప్రభుత్వం రైతుల గోసపెట్టకుండా వెంటనే పూర్తిస్థాయి కొనుగోలును చేపట్టి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు లేని పక్షంలో రానున్న రోజుల్లో మరింత పెద్ద ఉద్యమంలో నిర్వహించడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు సీత వెంకటేష్, మండల పట్టణ ప్రధాన కార్యదర్శిలు చిలువేరు బాల నరసింహ గునిగంటి మల్లేష్ గౌడ్, నాయకులు ముత్యాల మైపాల్ రెడ్డి నోముల మాధవరెడ్డి , బత్తుల శ్రీశైలం గౌడ్, రావుల శేఖర్ రెడ్డి, య ఖరి నర్సింగరావు, మండల నరసింహ, రమావత్ రాజు, మన్నె పద్మా రెడ్డి, బిక్షపతి, పెద్దిరెడ్డి యాదగిరి, మద్ది నర్సిరెడ్డి, మద్ది చంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, నోముల ఉపేందర్ రెడ్డి, వాకిటి బాల్రెడ్డి, గొంగిడి వెంకట్ రెడ్డి, జింకల యాదగిరి, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి చివరి ఓసి సిఎం రేవంత్, మిర్యాలగూడ చివరి ఓసి ఎమ్మెల్యే బిఎల్ఆర్

- కులగణన చేయాలన్న రాహుల్ గాంధీని నమ్ముతా:తీన్మార్ మల్లన్న

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 3:-** తెలంగాణ రాష్ట్రానికి సిఎం రేవంత్ రెడ్డి చివరి ఓసి సిఎం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆఖరి ఎమ్మెల్యేనని మిర్యాలగూడలో కుట్రలు కుతంత్రాలు చెల్లవు, ఆఖరి ఓసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అని తీన్మార్ మల్లన్న జోస్యం చెప్పారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ గాంధీ స్టేడియంలో ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 వరకు జరిగిన బిసి గర్జన సభలో ఆయన మాట్లాడుతూ దామరచర్ల మండలంలో డిప్యూటీ సిఎం, మంత్రుల కార్యక్రమం పెట్టింది బిసి గర్జనను విఫలం చేయడానికేనన్నారు. తీన్మార్ మల్లన్న పని తనం నచ్చకుంటే వెంటనే రాజీనామాచేస్తానన్నారు. పని తనం మంచిగా లేదంటే ఈ క్షణం రాజీనామా చేస్తానన్నారు. కుల గణన చేయాలన్న రాహుల్ గాంధీని తాను నమ్ముతానన్నారు. పిడికెడు మంది లేనోల్లు ఓసి ఎమ్మెల్యేలను రాజకీయ సమాధి చేస్తాను. బిసి గుర్రాలు జాడించి కొడితే గల్లంతు అవుతారన్నారు. తమిళనాడు అసెంబ్లీలో 8 మంది ఓసిలు, మిగిలిన వారంతా బిసిలే ఉన్నారన్నారు, ఆ పరిస్థితి తెలంగాణలో రావాలన్నారు. విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. 119 సభలు పెడతామన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు బిసిలు అండగా ఉంటారన్నారు. నరేంద్ర మోడీ కులగణన చేస్తారా కుర్చీ వదులుకుంటారా లేదా అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల పేర ప్రజల సొమ్ము చేసుకుంటున్నారన్నారు. సికింద్రబాద్ పరేడ్ గ్రౌండ్లో గర్జన పెట్టి అంతు చూస్తామన్నారు. సభ వేదికకు తీన్మార్ మల్లన్న తదితరులను ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా బిసి నేత టీ.అర్జున్ ఆధ్వర్యంలో తీసుకు వచ్చారు. సభలో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నను సిఎంగా చూడాలని కార్యక్రమంలో ఐఎఎస్ మాజీ అధికారి చిరంజీవులు, రజిని, ప్రొఫెసర్ లక్ష్మణ్, వెంకట్ రాజులు, పుట్ట మల్లన్న, కుమారస్వామి శాసనమండలి మాజీ వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజి ఎమ్మెల్సీ పూల రవీందర్, ఆకుల లలిత, చెరుకు సుధాకర్, వట్టే జానయ్యయాదవ్, పిల్లి రామరాజు యాదవ్, విద్యుత్ ఉద్యోగుల బిసి నేత ప్రేమ్ కుమార్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కోల సైదులు, మారం శ్రీనివాస్, ఎ.నాగార్జున చారి, పుష్పాల సత్యం, ఈశ్వరచారి, జయరాజు పాల్గొన్నారు.





## రామనూజచార్యులు ప్రధమ వర్ధంతి

**నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాజీ ఎమ్మెల్యేలు ఎన్బిఆర్, తిప్పన, జడ్పి మాజీ చైర్మన్ సిడిఆర్**












**మిర్యాలగూడ నవంబర్ 3:–** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు ప్రధమ వర్ధంతినీ మిర్యాలగూడ పట్టణంలోని నందిపహాడ్ బృందావన్ గార్డెన్స్ లో కుటుంబ సభ్యులు ఆయన స్నేహితులు ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పూలు సమర్పించి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డీ,మాజీ జడ్పి చైర్మన్ సీడీ రవికుమార్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ లు రామనూజచార్యులు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామనూజచార్యులు సేవలు శ్లాఘనీయమన్నారు. విద్యారంగంతోపాటు సామాజిక రంగాలలో ఎనలేని సేవలు అందించిన మానవతామూర్తి అని కొనియాడారు. అనంతరం లయన్స్ క్లబ్ వారు సమాకూర్చిన నిధితో పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమనాన్ని అందించారు. లయన్ రామానుజాచార్యులుతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, మట్టి మనిషి వేనెపల్లి పాండురంగారావు, జిల్లా మాజీ ఆర్బిఎస్ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, పాలుట్ల బాబయ్య, అంగోతు హతీరాంనాయక్, పూల రవీందర్, కర్నాటి రమేష్, ముక్కపాటి వెంకటేశ్వరరావు, డైమండ్ శ్రీనివాస్, డాక్టర్ జె.రాజు, కృష్ణారెడ్డి, రామకృష్ణరెడ్డి, రత్నాకర్రెడ్డి, మామిళ్ళ శ్రీనివాస్రెడ్డి, బిఎం.నాయుడు, గోపాలకృష్ణ, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయడానికి

# సర్వం సిద్ధం

- పురపాలక కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు
- ఎస్సీ హాస్టల్లో వసతులను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు
- యాదాద్రి భువనగిరి జిల్లాకలెక్టర్ హనుమంతరావు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 03** రైతుల పండించిన చివరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సర్వం సిద్ధం చేసిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.పురపాలక కేంద్రంలో ఆదివారం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం, పెద్దగూడెంలోని ఐకెపి సెంటర్ ని ఆయన సందర్శించారు,ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందితో ఏర్పాట్లపై ఆరా తీశారు, మార్కెట్లో ధాన్యం నిల్వలు కొనుగోలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించిన ఇప్పుడే వేగవంతం అవుతాయని ఆయన తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లు సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. కల్లాలలో ధాన్యంనీ రైతులు తేమశాతాన్ని17 లోపు సిద్ధం చేసుకున్న తరుణంలోనే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడానికి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. దాని విషయంగా రైతులంతా సహకరించాలని ఆయన తెలిపారు. ధాన్యం వేగవంతం కొనుగోలు చేసే విషయంలో జిల్లా వ్యాప్తంగా అన్ని రైస్ మిల్లుల్ని సంసిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే కొనుగోలు విషయాలలో కొద్ది జాప్యం జరిగిన రాత్రులు కూడా ధాన్యం కొనుగోలు చేయడానికి అమాలీలను సిద్ధం చేయాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీచేస్తామని దానికి అనుగుణంగా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలక్ట్రిసిటీ సదుపాయాన్ని ఏర్పాటు చేయడానికి సంబంధిత శాఖకు ఆదేశాల జారీ చేశామని ఆయన తెలిపారు. దళారుల మాట విని మోసపోకుండా ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందే విధంగా రైతులతో తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి నిర్భయంగా అమ్ముకునే విధంగా నేర్పాట్లు చేస్తామని కొన్న మూడు నాలుగు రోజుల్లో డబ్బులు రైతులకు అందించే విధంగా కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు.విద్యార్థులకు మౌలిక వసతులుఅన్ని విధాలుగా అందేర్పాట్లు చేయాలి అని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఎస్సీ బాలిక హాస్టల్ ని ఆయన ఆస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా హాస్టల్ లోని అన్ని విభాగాలను పరిశీలిస్తూ వార్డెన్ కి తగిన సూచనలు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహాలలో విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించే విధంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన తెలిపారు సంబంధిత అధికారులు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేసుకునే విధంగా ఉండాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు, తాసిల్దార్ ఎం మహేందర్ రెడ్డి, నాయబ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి శైలజ, జూలూరు పిఏసిఎస్ చైర్మన్ అందెల లింగం యాదవ్, పిఏసిఎస్ సీఈవో బాల్రెడ్డి, రెబ్బాసు నరసింహ,సిపిఎం నాయకులు కోట రామచంద్రారెడ్డి, రైతు సంఘం నాయకులు బాల్రెడ్డి, ఏఈఓ ప్రియాంక, సిబ్బంది శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు









## వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**భువనగిరి:–నవభూమి:** జిల్లాలోని పోచంపల్లి, పిల్లాయపల్లి, పీఏసీఎస్, పెద్ద గూడెం, తుమ్మ గూడెంలో వరి కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ హనుమంతురావు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వరి ధాన్యాన్ని కొను గోలు చేసేందుకు సంకల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్– ఏ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు అదే విధంగా సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన అన్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరుగకుండా ప్రభుత్వం లక్ష్యం ప్రకారం వరి కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు వివరాలు ట్యాబ్ లో వెంటనే నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి గోపాల్ , తహసీల్దార్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయ కల్పనకు

# గణన: ఎంపీ చామల

**ఆలేరు, –నవభూమి:** రాజ్యాంగ ఫలాలు అన్నివర్గాల ప్రజలకు సమానంగా అందించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు శ్రీకారం చుట్టిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ నెల 6 నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో పీసీసీ పిలుపు మేరకు శనివారం ఆలేరులో యాదాద్రి భువనగిరి జిల్లాస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులకు జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా కొన్నివర్గాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు. సర్వే చేసే సిబ్బందికి పార్టీ శ్రేణులు సహకరించాలన్నారు. ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సర్వే సమయంలో అన్ని కులాలకు చెందిన సమగ్ర సమాచారం సేకరించడం జరుగుతుందన్నారు. సర్వే సమయంలో క్రియాశీలకంగా పనిచేసే వారికి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యమిస్తామన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. 1931 తర్వాత కులాల వారీగా సంఖ్యను తేల్చేందుకు జరుగుతున్న సర్వే కావడంతో అత్యంత ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. సర్వేకు ప్రభుత్వ చట్టబద్ధత కల్పించినందున ఇకమీదట జరిగే అన్ని అంశాలకు ఇదే ప్రామాణికం అవుతుందన్నారు. సర్వేను వ్యతిరేకిస్తున్న భాజపా, భారాస వైఖరి ఏమిటో ప్రజలకు బహిర్గతం చేయాలన్నారు. డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో జనగాం ఉపేందర్‌రెడ్డి, నీలం పద్మ, చీర శ్రీశైలం, మహ్మద్ అతహర్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, కె.సాగర్‌రెడ్డి, ఎంఏ ఎజీస్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి తరం విద్యార్థులను

# యువ రచయితలుగా తయారు చేయాలి

**రామగిరి–నవభూమి:** నేటి తరం విద్యార్థులను యువ రచయితలుగా తయారు చేయాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా వారిని సాహిత్య అంశాలపై చైతన్యం చేసి నూతన రచనలు వెలుగులోకి తేవాలని ప్రముఖ సాహితీవేత్త సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండలోని టీఎస్‌యూటీఎఫ్ భవనంలో తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సాహిత్య సదస్సులో ఆయన మాట్లాడారు. సాహిత్య రంగంలో అభ్యుదయ సాహిత్యం నుంచి ఇప్పటి వరకు వచ్చిన సాహితీ సంస్థలు, వాటి దృష్టి కోణాలు, పరిమితుల గురించి వివరించారు. ఇన్నాళ్లు అణగారిన వారి జీవితాలపై ఆధిపత్యం చేసిన మత దురహంకారం మళ్లీ పడగా విప్పి విజృంభిస్తున్నదన్నారు.

ఇది సాధారణ ప్రజల జీవితాలకు ప్రమాదమని, వాటిని ప్రశ్నించే వైఖరితో రచయితలు, కవులు స్పందించాలని తెలియచేశారు. ముఖ్యంగా విద్యార్థులైన యువ రచయితలు ఈ పనికి పూనుకోవాలన్నారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.అనందాచారి మాట్లాడుతూ సమజం సమూహం నుంచి చీలి ఒంటరి తనంలోకి వెళ్లిపోవడం చాలా ప్రమాదకరమని తెలిపారు. కవులు, రచయితలు స్తబ్ధత నుంచి బయటపడి సరికొత్త సృజనకు ఉపక్రమించాలని, అందుకోసం సమాజాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. ఇదే సభలో స్వీయ కవితల్లో వస్తువుపై జీవకవి అనే అంశంపై మునాస్ వెంకట్, స్వీయ కథల్లో సామాజిక జీవన చిత్రాలపై ప్రముఖ కథా రచయిత భూతం ముత్యాలు, స్వీయ గీతాల్లో సామాజిక స్పృహపై ప్రముఖ గాయకుడు అంబటి వెంకన్న, కవి సమ్మేళనంలో పలువురు కవులు ప్రసంగించారు.

సాయంత్రం జరిగిన ముగింపులో తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డిగ్రీ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ఉమ్మడి జిల్లాకు చెందిన 147మంది విద్యార్థులు కవితలు రాయగా వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, ఐదు కన్సోలేషన్ బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో జిల్లా అధ్యక్షుడు కుకుడాల గోవర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనంతజు మోహనకృష్ణ, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ప్రముఖ కవులు, సాహితీవేత్తలు సాగర్ల సత్తయ్య, తండు కృష్ణకౌండిన్య, బండారు శంకర్, పెరుమాళ్ల ఆనంద్, చింతోజు మల్లికార్జునచారి, బాసరాజు యాదగిరి, నాగిరెడ్డి, అరుణ జ్యోతి, తరుణోజు భీష్మాచారి, గేర నరసింహ, బూర్గు గోపీకృష్ణ, హసేన, లయన్స్ వనం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ సాహితీవేత్త సుంకిరెడ్డి నారాయణరెడ్డి



# త్వరలో తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యుత్ విధానం

- నిష్ణాతులు, మేధావులు, ప్రజల అభిప్రాయాలతో అసెంబ్లీలో చర్చించి నూతన విధానం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 3:–** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామశివరులోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపిఎస్)లో ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి యూనిట్ –1 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గతంలో వైటిపిఎస్ యూనిట్–2 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా పూర్తిస్థాయిలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేస్తామని తెలిపారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్ర నూతన ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టబోతున్నామని, ఇందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్తు నిష్ణాతులు, మేధావులు, అన్ని వర్గాలకె ప్రజలందరి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని, అసెంబ్లీలో చర్చించిన తర్వాత అందరి అభిప్రాయాలతో నూతన విద్యుత్ విధానం (ఎనర్జీ పాలసి)ని ప్రకటించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పాదనను చేపడుతున్నామని, 2028 –29 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండవచ్చని అంచనాలు రూపొందించడం జరిగిందని, ఇది 2034–35 నాటికి 31,809 మెగావాట్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. డిమాండ్ కనుగుణంగా విద్యుత్తు ఉత్పాదన పెంచుతూ తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళుతున్నదని, రాష్ట్ర పురోభివృద్ధిని, వ్యవసాయ, పరిశ్రమ, గృహ అవసరాలను అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఏ రంగంలో విద్యుత్ సమస్య రాకుండా పూర్తిస్థాయిలో విద్యుత్తు అందించే విధంగా ప్రణాళికలతో ముందుకు పోతున్నట్లు ఆయన చెప్పారు. పరిశ్రమలు, ఇతర అవసరాలకు విద్యుత్తు లేదు అని అనిపించుకోకుండా అన్ని అవసరాలు తీర్చేలా పూర్తిస్థాయిలో నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఆయన వెల్లడించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నామని, ఇందుకు తగ్గట్టుగా విద్యుత్తు ఉత్పాదన చేపట్టి రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుతామని తెలిపారు. ఇందులో భాగంగా సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని బహుళ జాతి కంపెనీలు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు, మార్కెటింగ్, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని వారు ఆశించిన గ్రీన్ పవర్ ను అందించేందుకు, ఆ విధమైన విద్యుత్ ఉత్పాదనకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. థర్మల్, సోలార్, హైడ్రో, పంప్ ఎనర్జీ వంటి రకరకాల విద్యుత్ ఉత్పాదన చేపట్టనున్నామని, భవిష్యత్తులో తెలంగాణ విద్యుత్ రంగం దేశానికి ఆదర్శంగా ఉండబోతున్నదని చెప్పారు. అంతకుముందు ఉప ముఖ్యమంత్రి, మంత్రులు దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు బొగ్గు అందించే ర్యాకుల రైల్వే వ్యాగన్ ను ప్రారంభించారు .రాష్ట్ర ఆర్థిక, ఇంధన వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, వైటిపిఎస్ చైర్మన్ సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కే.జయవీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కె. శంకర్ నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఎస్పి కె. రాజశేఖర్ రాజు, వైటీపీఎస్ టెక్నికల్ డైరెక్టర్ అజయ్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ సచ్చిదానంద, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, టిపిసి సిఈ శ్రీనివాస్ ఉన్నారు.







